



తిమ్మాపూర్: పొరండ్ల శివారులో లోలెవల్ బ్రిడ్జిపై వరదనీరు, గంగాధర: నిండుగా వెంకటాయిపల్లి వాగు



శంకరపట్నం: మత్తడి దూకుతున్న రామసముద్రం చెరువు

ముంచెత్తిన వాన

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో ఆదివారం తెల్లవారుజాము నుంచి వాన దంచి కొట్టడంతో చెరువు, కుంటలు మత్తడి దూకాయి. వరదలకు పంట పొలాలు నీట మునిగాయి. ఇళ్ల లోకి వరదనీరు చేరడంతో సామాన్లు, నిత్యావసర వస్తువులు తడిసిపోయాయి. ప్రత్యేక అధికారులు ఆయా గ్రామాల్లో పరిస్థితులను అధికారులు పర్యవేక్షిం చారు. ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లోకి వరదనీరు చేరింది. జీపీ సిబ్బంది వర్షంలోనే కాల్వలు తీసి దిగువకు నీరు పంపించే పనులు చేపట్టారు. కల్వర్టుల పైనుంచి వరదనీరు ప్రవహిస్తోంది. వాగులు, కాలువల్లో సామర్థ్యంకు మించి వరదనీరు ప్రవహి స్తుండటంతో కట్టల పరిధి ప్రమాదకరంగా మారిం దన్నారు. శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. పలు గ్రామాల్లో రెండు ఇళ్లు పాక్షికంగా కూలినట్లు అధికారులు వివరించారు. పంట పొలాల్లో ఇసుకమేట వేసింది. లోలెవల్ బ్రిడ్జీలు దాటలేక ఇబ్బందులు పడ్డారు. ప్రజలు ఎటూ వెళ్లలేక ఇళ్లలోనే ఉండి పోయారు. మురుగుకాలువ లు నిండి వీధుల వెంట ప్రవహిస్తుండటంతో గ్రామ పంచాయతీ సిబ్బంది కాలువలను శుభ్రం చేయిం చారు. డ్రైనేజీని వ్యవస్థ సక్రమంగా లేక అవస్థలు పడ్డారు. రహదారులపై చెట్లు పడిపోవడంతో గ్రామస్తులు తొలగించారు. కాలనీలు, లోతట్టు ప్రాంతాల్లోకి వరదనీరు చేరడంతో నిత్యావసర సరుకులు కొనుగోలు చేసుకునేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో పున రావాసం కల్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కొన్ని కల్వర్టులు ప్రమాదకరంగా మా రాయి. పలు చోట్ల పోలీస్, రెవెన్యూ అధికారులు దారులను మూసివేయించారు.



వీణవంక: గొల్లపల్లి వద్ద కల్వర్టు తెగిపోవడంతో నడిచిపోతున్న ప్రయాణికులు



చొప్పదండి: ఆర్నకొండ- రాగంపేట మధ్య పొంగి పొర్లుతున్న పందివాగు వద్ద పహారా



మానకొండూర్-జమ్మికుంట దారిలో లోలెవల్ బ్రిడ్జి పైనుంచి ప్రవహిస్తున్న వరదనీరు



శంకరపట్నం: చెరువును తలపిస్తున్న మొలంగూర్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల



గన్నేరువరం: గుండ్లపల్లి- కరీంనగర్ రహదారిపై ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీరు



గన్నేరువరం: గునుకుల కొండాపూర్‌లో ఇంటిలోకి చేరిన వరద నీరు



గన్నేరువరంలో రహదారిపై పడిపోయిన చెట్టును తొలగిస్తున్న గ్రామస్తులు



గంగాధర:నారాయణపూర్ రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ అనుపమరావు



రామడుగు: గుండిలో గండిపడిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ అనిల్‌ప్రకాశ్



ఇల్లందకుంట: పాతర్లపల్లి గ్రామం వద్ద లో లెవల్ వంతెన పైనుంచి ప్రవహిస్తున్న వరద



శంకరపట్నం: ఉధృతంగా ముత్తారం వాగు



శంకరపట్నం: వర్షంలోనే వరదనీటిని దిగువకు పంపిస్తున్న జీపీ సిబ్బంది



జమ్మికుంట పట్టణంలోని 16వ వార్డులోని ఇళ్లలోకి చేరిన వర్షం నీరు



చొప్పదండి: పట్టణంలోని కుడిచెరువు సమీపంలోని మురుగునీటి గుంతతో దోమలు విజృంభి స్తున్నాయి. పలు కాలనీల నుంచి మురుగునీరు రెడ్డి కాలనీ సమీపంలోకి చేరి నిలుస్తోంది. వర్షాలకు మురుగునీరు అంతటా ప్రవహించే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు మురు గునీరు నిల్వ ఉండకుండా అధికారులు చర్యలు చేపట్టాలి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి

నాగరాజు, చొప్పదండి మున్సిపల్ కమిషనర్, సెల్ నం.: 9949267882

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉం దో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



రేణికుంట వద్ద మోయతుమ్మెద వాగును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తదితరులు

తిమ్మాపూర్: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని మానకొం డూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచిం చారు. మండలంలో వర్షపాతం, వరదల పరిస్థితిపై తహసీల్దారు, ఎంపీడీవోలతో ఎప్పటికప్పుడు మా ట్లాడారు. ఇబ్బందులుంటే వెంటనే సమాచారం అందించాలని, వరద ప్రవహిస్తున్న రోడ్డు మార్గాలు , వాగుల వైపు ప్రజలకు వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. రేణికుంట బ్రిడ్జి వద్ద ఉధృతంగా ప్రవహిస్తూన్న మోయతుమ్మెద వాగు వరద ప్రవాహాన్ని పరిశీలించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో రెడ్డి కాలనీలో ఇండ్లలోకి వచ్చిన నీటిని పరిశీలించి వెంటనే వరద నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలి అధికారులను ఆదే శించారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నందున చెరువులు వాగులు, రిజర్వాయర్లల్లో వరద నీరు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అటువైపు వెళ్లొద్దన్నారు. వెంట తహసీల్దార్ విజయ్, ఎంపీడీవో విజయ్ కుమార్ పార్టీ మండల అధ్య క్షుడు మోరపల్లి రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

డెయిరీ చెరువు శిఖంలో ఉందా..

గన్నేరువరం: గుండ్లపల్లి చెరువులో శిఖంలో కరీంన గర్ డెయిరీ ఉందా.. దానికి ఎలా అనుమతులు ఇచ్చారు, హద్దుల రికార్డులను పరిశీలించాలని ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులు సూచించారు. ఆదివారం గుండ్లపల్లి-కరీంనగర్ రహదారిపై పారు తున్న వరద ఉధృతిని ఎమ్మెల్యే పరిశీలించారు.

అత్యవసరమైతే బయటకు రావాలి

గంగాధర: భారీ వర్షాలకు వాగులు ఉప్పొంగి ప్రవ హిస్తున్నందున రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వేర్వేరుగా ప్రకటనల్లో కోరారు. అత్యవసర పనులు ఉంటే మినహా ఇంటి నుంచి బయటకు రావొద్దని సూచించారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉండేవారు అప్రమత్తంగా ఉం డాలనిరు. ప్రమాదాలు జరిగే అవకాశాలు కనిపిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

నష్టం జరగకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్: వర్షాల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సూచించారు. ఆదివారం ఫోన్ ద్వారా నియోజకవర్గంలోని పరిస్థితిని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. రెండు రోజులుగా కు రుస్తున్న వర్షాలతో ఇప్పటికే రాష్ట్రం అతలాకుతలం అవుతుందని, నియోజకవర్గంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండి ఎలాంటి విప త్తునైనా ఎదుర్కోవడానికై నా సిద్ధంగా ఉండాల న్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి ఆస్తి, ప్రాణం నష్టం జరగకుండా చూ డాలని ఆదే శించారు. నియోజకవర్గంలోని ప్రజలంతా జాగ్రత్త గా ఉండాలని, అవసరమైతే తప్పా బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయబావుల దగ్గ రికి వెళ్లే రైతులు సైతం చాలా జాగ్రత్తగా ఉండాలని, మోటార్లు ఆన్ చేసేటప్పుడు తడిచేతులతో తాకకుం డా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ప్రమాదాల బారినపడొద్దు

మానకొండూర్‌రూరల్: భారీ వర్షాలు కురుస్తున్నం దున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రాజేశ్వరి అన్నారు. వివిధ గ్రామాలలోని ప్రజలు, వృద్ధులు, పిల్లలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటికి రావొద్దన్నారు. శిథిలావస్థలో ఉన్న గృ హాల్లో నివసించకూడదని, వర్షానికి కుంటలు, చెరువుల వద్దకు వెళ్లొద్దని, ప్రమాదాల బారిన పడ కూడదన్నారు. విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద ఉం డొద్దన్నారు.

పునరావాస కేంద్రానికి తరలింపు

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామంలో శిథిలావస్థలో ఇంటినుంచి పల్లె నారాయణరెడ్డి దం పతులను ఆదివారం పునరావాస కేంద్రానికి తర లించినట్లు ఎంపీడీవో కృష్ణప్రసాద్ తెలిపారు. మం డలంలోని గొల్లపల్లి గ్రామంలో జాతీయ రహదారి పనులు నడుస్తుండడంతో రోడ్డు పక్కన నివాసం ఉంటున్న ప్రాంతాల్లోకి వరదనీరు చేరే ప్రమాదం ఉండడంతో నాలుగు కుటుంబాలను ప్రభుత్వ పాఠ శాలలో ఏర్పాటు చేసిన పునరవాసకేంద్రానికి తర లిస్తామన్నారు.

క్లుప్తంగా

రంగసాయిపల్లిలో బీజేపీ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో బీజేపీ నాయకులు

రామడుగు: మండలంలోని రంగసాయిపల్లిలో ఆదివారం బీజేపీ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సం క్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తూ సభ్య త్వాలు చేయించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవీందర్, మునిగంటి శ్రీనివాసా చారి, మండల శేఖర్, నీలం రవి, బసరవేని శేఖర్, తిరుపతి, సందీప్, లింగంపల్లి శ్రీని వాస్ పలువురు పాల్గొన్నారు.

రుణమాఫీపై బీఆర్‌ఎస్ ప్రచారాన్ని నమ్మొద్దు



మాట్లాడుతున్న పత్తి కృష్ణారెడ్డి, తదితరులు

జమ్మికుంట: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవేరుస్తుందని, రెండు లక్షల రుణమాఫీపై బీఆర్‌ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాన్ని రైతులు నమ్మొదని పీసీసీ కమిటీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో మాట్లాడారు. రుణమాఫీలో కొన్ని ఇబ్బందులు నెలకొన్నాయని, వ్యవసాయ అధికారులు గ్రామాల్లోకి వచ్చి రైతుల వివ రాలు తీసుకుంటూ పరిష్కార మార్గాలు చూయిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి సిద్ధంగా ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్య క్షుడు సుంకరి రమేశ్, కమలాపూర్ బ్లాక్ కాంగ్రె స్ అధ్యక్షుడు బాలసాని రమేష్, ఇల్లందకుంట, వీణవంక మండల అధ్యక్షులు ఇంగిలి రామా రావు, సాయబ్ హుస్సేన్, కౌన్సిలర్లు శ్రీపతి నరేష్, దిడ్డి రాము, నాయకులు శ్రీహరి, ముద్ద మల్ల రవి, పాతకాల అనిల్, పంజాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసపత్రాలు అందజేత



ప్రశంసపత్రాలు, ఐడీ కార్డులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

జమ్మికుంట: తెలంగాణ భాషా సంస్కృతిశాఖ సౌజన్యంతో తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ కరీం నగర్ వార్షికోత్సవంలో 1500 మంది పాల్గొన్నారు. మున్సిపల్ పరిధి అబాది జమ్మికుంట శివకేశవ కళా బృందం ప్రతిభ కనబరిచి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు నమోదు చేసిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు ఆదివారం అభినందిం చారు. కళా బృందానికి ప్రశంసాపత్రాలు, ఐడీకార్డు లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్, కళా బృందం మహిళలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న డాక్టర్ నిఖిత

జమ్మికుంట: మండలంలోని మడిపల్లి గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హన్మకొండ లక్ష్మీనరసింహ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భం గా 132 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మం దులు పంపిణీ చేశారు. అనంతరం పరిసరాల, వ్యక్తి గత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో గైనకాలజిస్టు నిఖిత, బాలవికాస సెంటర్ మేనేజర్ సులోచన, కోఆర్డినేటర్ సుమలత, స్వాతి, కారోబార్ పర్శరాములు, ఫీల్డ్ అసిస్టెంట్ రంజిత్, పీఆర్‌వో సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

యువకుల ఔదార్యం

వీణవంక: మండలంలోని మామిడాలపల్లి గ్రామ శివారు గొల్లపల్లి ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు భారీ వరదలకు తెగిపోయింది. జమ్మికుంట, వీణవంక మీదుగా కరీంనగర్‌కు నిత్యం వాహనాలు వెళ్లుంటాయి. ఇటీవల కల్వర్టు మరమ్మతు చేయడా నికి కాంట్రాక్టర్ ఏర్పాట్లు చేస్తుండగా కల్వర్టు తెగిపోవడంతో మామిడాలపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి తిరుపతేశ్, మ్యాకల మనోజ్, గుండేటి మహేశ్ అనే యువకులు వర్షంలోనూ రోడ్డుకు ఇరు వైపులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఉన్న తాధికారులకు సమాచారం అందించి వాహనాలను దారి మళ్లించారు. దీంతో యువకులను పలువురు అభినందించారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న పెన్షనర్లు

హుజూరాబాద్: పెన్షనర్‌ల సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని తహసీల్దార్, ఎస్‌టీవో కార్యాలయాల ఎదుట ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా తాప్రా జిల్లాశాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పెన్షన్ విధానాలతో పింఛన్‌దారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వెంటనే పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలన్నారు. నిరసనలో పెన్షనర్స్ సంఘం బాధ్యులు చీకట్ల సమ్మయ్య, మండల వీరస్వామి, సయ్యద్ మునీరొద్దీన్, రామకి ష్టయ్య, గొట్టె జమదగ్ని, తౌటం శ్రీహరి, పరాం కుశం, సనత్ కుమార్, గాజ గంగయ్య, దొంత హరికిషన్ తదితరులు ఉన్నారు.

పరామర్శ



ఓదెమ్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కొత్త శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు

చిగురుమామిడి: మృతుల కుటుంబాలకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని పార్టీ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. చిగురుమామిడికి చెందిన రైతు సమన్వయ సమితి మాజీ కో ఆర్డినేటర్ తిరు పతి నాయనమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం నాయకులతో కలిసి పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, మాజీ సర్పం చ్ బెజ్జంకి లక్ష్మణ్ పలువురు ఉన్నారు.

మృతుని కుటుంబాన్ని ఆదుకుంటాం

మున్సిపల్ పబ్లిక్ హెల్త్ వర్కర్ మారపల్లి శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకుంటామని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, కమిషనర్ అయాజ్ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, సిబ్బందితోపాటు తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం



చైర్మన్ ఓదెలును సన్మానిస్తున్న సంపత్

మానకొండూర్‌రూరల్: మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా లలితాపూర్ గ్రామానికి చెందిన మర్రి ఓదెలు ప్రమాణ స్వీకారం చేసి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భం గా కాంగ్రెస్‌పార్టీ జిల్లా కమిటి కార్యదర్శి గసిగంటి సంపత్, అనుచరులతో కలిసి చైర్మన్‌ను ఆయన ఇం టిలో ఘనంగా సన్మానించారు. చైర్మన్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బోడ వినోద్, అశోక్, రామగిరి రాజు, సాగర్, వికాస్, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ యూత్‌క్లబ్

చొప్పదండి: మండలంలోని రెవెల్లి హనుమాన్ యూత్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా సుద్దాల సాయికృ ష్ణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా వడ్నాల సిద్ధార్థ, సీపెల్లి వినయ్, వంగపల్లి కరుణాకర్, ప్రధాన కార్య దర్శిగా సీపెల్లి నవీన్‌కుమార్, బందారపు మణికం ఠ, అంతగిరి సందీప్, కోశాధికారిగా గ్యాజంగి అనీశ్, కార్యదర్శులుగా బందారపు అజయ్, గ్యాజంగి సాయికిరణ్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా గడ్డం ప్రేమ్‌చంద్, తదితరులు ఎన్నికయ్యారు.

ముదిరాజ్ యువజన సంఘం

చొప్పదండి: పట్టణంలోని ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షుడిగా చీకట్ల గంగరాజు ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఉపాధ్యక్షుడిగా గనవేని శ్యామ్, ప్రధాన కార్యద ర్శిగా సాగర్, కోశాధికారిగా కుమార్, చీకట్ల శ్రీను, గౌరవ అధ్యక్షుడిగా పిట్టల రాజు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్ అభినందించారు.

ఒరిజినల్ ఆధార్‌కార్డులతో హాజరుకావాలి

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్ సొసైటీలో సోమవారం ఉదయం 10 గంటలకు రుణమాఫీ కానీ రైతుల కోసం రేషన్ కార్డు సర్వే నిర్వ హించనున్నామని ఏఈవో నరేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒరిజినల్ ఆధార్‌కార్డులతో కుటుంబ సభ్యులందరూ హాజరుకావాలన్నారు. ఇతర కారణాలతో రుణమాఫీ కానివారు రావొద్దని సూచించారు.

అర్హులకు రుణమాఫీ వర్తింపజేయాలి

వీణవంక: అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని బీఆర్‌ఎస్ వీణవం క మండల సీనియర్ నాయకుడు గొట్టిముక్కుల రవీందర్‌రావు అన్నారు. మం డలంలోని బేతిగల్ గ్రామంలో మట్లాడారు. లేనిపోని కొర్రీలు పెట్టడం వల్ల అర్హులైన చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని, దీంతో రైతులు ఆందోళ నకు గురవుతున్నారని ఆరోపించారు. రూ.2లక్షల పైన రుణం ఉన్న రైతులకు మాఫీ కాకపోవడం బాధాకరమన్నారు. కాలయాపన చేయడానికే ప్రభుత్వం నాటకాలాడుతోందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1974-75 పదో తర గతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఓ ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఒక్కచోట చేరి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న రోజులనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.